అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 21, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :38 | పేజీలు :04



# ఓపెన్ కాస్ట్ తరహా తవ్వకాలు!

- శంకరాంపల్లిలో ఓ కాంట్రాక్టర్ దాష్టికం
- మండలంలో అభివృద్ధి మాటున యథేచ్ఛగా సాగుతున్న మట్టి దందా
- అండదండలున్నాయంటూ బుకాయిస్తున్న వైనం
- పర్మిషన్లు లేవంటున్న అధికారులు
- తవ్వకాలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

03

## పేలిన మావోల ప్రెషర్ బాంబు

- నలుగురు వ్యక్తులకు గాయాలు
- తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న ఓ యువకుడు
- ములుగు జిల్లాలో ఘటన

03

## ఇద్దరు టీచర్ల సస్పెన్షన్

- విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం ఫలితం
- పదో తరగతి పరీక్ష కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

04

# ఇల్లీగల్






### అటవీ శాఖ నుంచి అనుమతి పొందకుండానే చెట్ల కటింగ్

- సుమారు ఎనిమిది ఎకరాల్లో టేకు చెట్ల పెంపకం
- 300 చెట్ల కటింగ్ కు తహసీల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్
- సమీపంలోని ఓ కోళ్ల ఫామ్ వద్ద మినీ సామిల్ ఏర్పాటుతో కలప సైజులు
- దాదాపు రూ.కోటికిపైగా విలువైన కలప అక్రమ రవాణా
- స్వప్రయోజనాల కోసం అటవీ అధికారుల హెల్ప్
- ప్రభుత్వ ఖజానాకు చిల్లు. వరంగల్ జిల్లాలో అక్రమ బాగోతం

02

అటవీశాఖలోని కొందరు అధికారులు తమ కర్తవ్యాన్ని పక్కన పెడుతున్నారు. స్వప్రయోజనాల కోసం అక్రమార్కులను ప్రోత్సహిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఓ ఘటన ఇందుకో మచ్చుతునక. ఇక్కడ ఓ ప్రైవేటు వ్యక్తికి చెందిన పట్టా భూమిలోని సుమారు రూ.కోటికిపైగా విలువైన టేకు చెట్లను అక్రమార్కులు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందకుండానే కటింగ్ చేశారు. అడ్డుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు అక్రమార్కులకు తమ వంతు హెల్ప్ చేశారు. దీంతో కొన్నివందల టేకు చెట్ల కటింగ్, కలప రవాణా అక్రమంగా జరిగిపోయింది. సర్కారు ఖజానాకు చిల్లు పడింది. – అక్షరదర్బార్, వరంగల్




రాజిపేట వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ ప్రతిపాదిత స్థలం

## రాజిపేట వద్దే

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

- 19.34 ఎకరాల్లో నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం
- ఇప్పటికే రూ.200కోట్లు మంజూరు
- త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమానికి కసరత్తు
- వెల్లడించిన పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ

03

పరకాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం చేపట్టే స్థలంపై కొంతకాలంగా నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రాజిపేట వద్ద ఇప్పటికే ప్రతిపాదించిన హౌసింగ్ బోర్డు స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. పరకాల– ఎర్రగట్టుగుట్ట మెయిన్ రోడ్డుకు సుమారు కిలోమీటర్ దూరంలో రాజపేట వద్ద హౌసింగ్ బోర్డుకు చెందిన 19.34 ఎకరాల స్థలం ఉంది. ఈ స్థలంతోపాటు మరికొన్ని ఇతర స్థలాలను కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు ఇటీవల అధికారులు ప్రతిపాదించారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతో పాటు అధికారులు ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. అయితే రాజిపేట వద్ద గల తమ బోర్డుకు చెందిన స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనపై హౌసింగ్ బోర్డు అధికారులు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం.

–అక్షరదర్బార్, పరకాల

శుక్రవారం
21.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



# ఇల్లీగల్..

- సుమారు ఎనిమిది ఎకరాల్లో టేకు చెట్ల పెంపకం
- 300 చెట్ల కటింగ్ కు తహసీల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్
- అటవీ శాఖ నుంచి అనుమతి పొందకుండానే చెట్ల కటింగ్
- సమీపంలోని ఓ కోళ్ల ఫామ్ వద్ద మినీ సామిల్ ఏర్పాటుతో కలప సైజులు
- దాదాపు రూ.కోటికిపైగా విలువైన కలప అక్రమ రవాణా
- స్వప్రయోజనాల కోసం అటవీ అధికారుల హెల్ప్
- ప్రభుత్వ ఖజానాకు చిల్లు.. వరంగల్ జిల్లాలో అక్రమ భాగోతం



వర్ధన్నపేట వద్ద అక్రమంగా కట్ చేసిన ఓ టేకు చెట్టు మొద్దు


అక్షరదర్బార్, వరంగల్ : అటవీశాఖలోని కొందరు అధికారులు తమ కర్తవ్యాన్ని పక్కన పెడుతున్నారు. స్వప్రయోజనాల కోసం అక్రమార్కులను ప్రోత్సహిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఓ ఘటన ఇందుకో మచ్చుతునక. ఇక్కడ ఓ ప్రైవేటు వ్యక్తికి చెందిన పట్టా భూమిలోని సుమారు రూ.కోటికిపైగా విలువైన టేకు చెట్లను అక్రమార్కులు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందకుండానే కటింగ్ చేశారు. అడ్డుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు అక్రమార్కులకు తమ వంతు హెల్ప్ చేశారు. దీంతో కొన్నివందల టేకు చెట్ల కటింగ్, కలప రవాణా అక్రమంగా జరిగిపోయింది. సర్కారు ఖజానాకు చిల్లు పడింది.

### - పట్టా భూమిలో పెంపకం

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఓ వ్యక్తి హైవేను ఆనుకుని ఉన్న సుమారు 8 ఎకరాల పట్టా భూమిలో కొన్నేళ్ల క్రితం టేకు మొక్కలను నాటారు. ఏపుగా పెరిగిన వీటిని టేకు కలప కోసం అమ్మేందుకు నిర్ణయించాడు. ఈ మేరకు 300 టేకు చెట్ల కటింగ్ కోసం కొద్ది నెలల క్రితం స్థానిక తహసిల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్ పొందాడు. కటింగ్ కోసం అనుమతులు కోరుతూ అటవీ శాఖకు దరఖాస్తు చేశాడు. దీంతో క్షేత్రస్థాయిలోని అటవీ అధికారులు ఈ టేకు చెట్ల కటింగ్ కోసం అంచనాలు వేశారు. ఈ మేరకు పట్టాదారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కటింగ్ కోసం ఒక్కో చెట్టుకు రూ.500 చొప్పున చెల్లించి అటవీ శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉంది.

### - ఏం జరిగిందంటే...

పట్టాదారు ఈ టేకు చెట్ల కటింగ్ కోసం చెట్టుకు రూ.500 చొప్పున చెల్లించి అటవీ శాఖ నుంచి అనుమతులు పొందలేదు. తన భూమిలో ఉన్న టేకు చెట్లను పొరుగున ఉన్న ఓ గ్రామానికి చెందిన కలప వ్యాపారికి అమ్మేశాడు. ఇంకేముంది ఆ వ్యాపారి సమీపంలోని ఓ కోళ్ల ఫారం వద్ద ఇటీవల మినీ సామిల్ ఏర్పాటు చేశాడు. కొద్ది నెలల నుంచి పట్టా భూమిలోని వందల టేకు చెట్లను కట్ చేసి ఈ మినీ సామిల్ వద్ద సైజులను తయారుచేసి దర్జాగా మార్కెట్ కు తరలించాడు. టేకు చెట్లను అక్రమంగా కట్ చేసి దాదాపు రూ.కోటికిపైగా విలువైన సుమారు రెండు వేల అడుగులకుపైగా కలపను రవాణా చేస్తుంటే అడ్డుకోవాల్సిన స్థానిక అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారు. కలప వ్యాపారితో అవగాహన కుదుర్చుకుని తమ వంతు సహకారం అందించటం ద్వారా లబ్ధి పొందినట్లు తెలిసింది. నిబంధనల ప్రకారం పట్టాదారు చెట్ల కటింగ్ కు డబ్బు చెల్లించి అనుమతులు పొందితే ప్రభుత్వానికి రూ.1.50 లక్షల ఆదాయం సమకూరేది. ఓ కలప వ్యాపారి ఇలా బరి తెగించటం, అటవీ అధికారులు హెల్ప్ చేయడం స్థానికంగా చర్చనీయమైంది.



CERTIFICATE OF TITLE ON PATTA PRODUCE ( See R 5(3) OF THE AP FOREST PRODUCE TRANSIT RULES,1970.
Certified that I have examined the rights and titles of applicant Sri/Smt Ambati Rajyalaxmi W/o Sambaiah & Yedula Shashirekha W/o Krishna Murthy R/o Wardhannapet over the 300 standing timber and other patta produce on the lands held by him/her, the particulars of the same are furnished in the Annexure.

Signature
Tahsildar Wardhannapet
TAHSILDAR WARDHANNAPET

ANNEXURE OF THE CERTIFICATE

| | | |
|---|---|---|
| 1 | Name of the Applicant or Pattadar | Ambati Rajyalaxmi W/o Sambaiah & Yedula Shashirekha W/o Krishna Murthy |
| 2 | Survey No and Extent | 724/A ( 7.34gts) 724/G ( 033gts) |
| 3 | Whether the land is a Patta Bilmagta or Inam | Patta land |
| 4 | Date of Sanction of Patta Bilmagata or inam as the case may be | No |
| 5 | Authority who sanctioned it and whether he was Competent ot accord such sanction | No |
| 6 | S.No extent at the tme of original grant and the correspoding present S.No and nature of the land I,e dry or wet | No |
| 7 | Conditions of grant, if any | No |
| 8 | (a) if it is a patta granted under the Bigawan System state whether Bigwan amount has been paid and if so whether fully or in part and whether for the entire area or only a prat of it showing the exact extent | No |
| | (b) Whether any rceipet has been produced in suppport of the Claim of Bigawan amount having been paid? Ifs o whether its genuineness has been verified from the offical records. | No |
| | ( c) If it is a patta land granted under Rule 17 of the Loani Rules of 1937 F. Please state whether the upset price fixed by the MRO has been paid full and if so given the credit particulars? | No |
| | (d) If it si a pata land graned under the loan rules of 1950 before they were amended making auction of the Forest Produce Compulsory before handing over possession to the assigner st ate whether the pattadar has paid valuation in full if so give the credit particulars? | No |
| | (e) If the land is Inam or Bilmagta state cleary with reference to the terms of the grant whether the occupant is entitled to the timber and if so to what extent ? | No |
| | (f) If the patta is situated in th schedule are is the Chapter = III A of A.P Forest Act, 1967, applicable to the area? | Np |
| 9 | Has th occupation of hteland been continuous if not give details of the transfer or tansfers together with datea nda lso the offical sanction for such transfers if necessary at that time? | No |

టేకు చెట్ల కటింగ్ కోసం తహసీల్దార్ నుంచి పొందిన ఓనర్ షిప్ సర్టిఫికెట్

# నేడు జీపీ షాపింగ్ కాంప్లెక్స్ కు వేలంపాట

అక్షర దర్బార్ ఆత్మకూర్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ కు వేలంపాటను శనివారం (22, తేదీ) ఉదయం 10 గంటలకు నిర్వహించనట్లు గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.కావున అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని కుల సంఘాల పెద్దలు, యూత్ సభ్యులు సకాలంలో హాజరై వేలం పాటలో పాల్గొనాలని కోరారు.



# తండ్రి స్పూర్తితో రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు

అక్షర దర్బార్,ఆత్మకూరు: హన్మకొండ జిల్లా, ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన పోతరాజు. పవన్ కుమార్ ఇటీవల రవీంద్రభారతిలో నిర్వహించిన కొలువుల పండుగ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈగా నియామక పత్రం అందుకున్నారు. అంతకుముందు విడుదల చేసిన గ్రూప్-4 లోనూ ఉద్యోగం సాధించి ప్రస్తుతం విద్యా శాఖలో పని చేస్తున్నాడు. ఎంతో పట్టుదలతో, ప్రణాళిక బద్ధంగా చదివానని, తన విజయానికి తండ్రి ఈశ్వరయ్య గారు ఎంతో స్పూర్తినిచ్చారని చెప్పాడు.



విజయచందర్ రెడ్డిని పరామర్శిస్తున్న సంతోష్ కుమార్

# విజయచందర్ రెడ్డిని పరామర్శించిన సిరంగి

అక్షర దర్బార్, పరకాల : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకొని హనుమకొండలో వారి నివాసంలో పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు. వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, దామెర మండలం బిజెపి అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, పరకాల, నడికూడ, దామెర మండలాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ఐనవోలు పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్

అక్షరదర్బార్, ఐనవోలు: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కోసం వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం ఆమె హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కొందరు సమావేశానికి హనుమకొండకు వెళ్ళగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్ల డబ్బాలను కలెక్టర్ పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను సబ్ సెంటర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.



ఆస్పత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

## పేలిన మావోల ప్రెషర్ బాంబు

- నలుగురు వ్యక్తులకు గాయాలు
- తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న ఓ యువకుడు
- ములుగు జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, వెంకటాపురం: పోలీసుల కోసం మావోయిస్టులు ములుగు జిల్లాలో అమర్చిన ప్రెషర్ బాంబు మరోసారి పేలింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు గాయపడగా వీరిలో ఒకరు తీవ్ర గాయాలైన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. వెంకటాపురంనూగూరు మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు శుక్రవారం ఉదయం వెదురు బొంగుల కోసం వీరభద్రవరం గ్రామ సమీపంలోని ముత్యం దార జలపాతం ప్రాంతానికి వెళ్లారు. మధ్యాహ్నం తిరిగి వస్తున్న క్రమంలో ముత్యందార జలపాతం సమీపంలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబుపై ఒకరి కాలు పడటంతో ప్రెషర్ బాంబు పేలింది. ఈ దుర్ఘటనలో ఇప్పగూడెం గ్రామానికి చెందిన యువకుడు బొగ్గుల కృష్ణమూర్తి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు కాగా మరో ముగ్గురు గాయపడినట్లు సమాచారం. తీవ్ర గాయాల పాలైన యువకుడు బొగ్గుల కృష్ణమూర్తి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. గతంలో కూడా ములుగు జిల్లాలో మావోయిస్టులు పోలీసుల కోసం అమర్చిన ప్రెషర్ బాంబులు పేలడం వల్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం గమనార్హం.




## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

- 19.34 ఎకరాల్లో నిర్మాణానికి నిర్ణయం
- ఇప్పటికే రూ.200 కోట్లు మంజూరు
- త్వరలోనే శంకుస్థాపనకు కసరత్తు
- వెల్లడించిన పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ

అక్షరదర్బార్, పరకాల : పరకాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం చేపట్టే స్థలంపై కొంతకాలంగా నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రాజిపేట వద్ద ఇప్పటికే ప్రతిపాదించిన హౌసింగ్ బోర్డు స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. పరకాల– ఎర్రగట్టుగుట్ట మెయిన్ రోడ్డుకు సుమారు కిలోమీటర్ దూరంలో రాజపేట వద్ద హౌసింగ్ బోర్డుకు చెందిన 19.34 ఎకరాల స్థలం ఉంది. ఈ స్థలంతోపాటు మరికొన్ని ఇతర స్థలాలను కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు ఇటీవల అధికారులు ప్రతిపాదించారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతో పాటు అధికారులు ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. అయితే రాజిపేట వద్ద గల తమ బోర్డుకు చెందిన స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనపై హౌసింగ్ బోర్డు అధికారులు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. అయితే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంపై తొలి నుంచి ప్రత్యేక చొరవ కనబరుస్తున్న స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి రాజిపేట వద్ద గల హౌసింగ్ బోర్డు స్థలానికి బదులు ప్రత్యామ్నాయంగా హౌసింగ్ బోర్డుకు నడికూడ మండల కేంద్రం వద్ద 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు సమాచారం. దీంతో రాజిపేట వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు గల అడ్డంకులు తొలగిపోయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రాజిపేట వద్ద గల 19.34 ఎకరాల్లో త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ శుక్రవారం వెల్లడించారు. నడికూడ వద్ద హౌసింగ్ బోర్డుకు 20 ఎకరాలను కేటాయించే ప్రక్రియ మొదలైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో దశలవారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మించేందుకు నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం తొలి విడత 55 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ నిర్మాణం కోసం రూ.1100 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పరకాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం రూ.200 కోట్ల కేటాయింపు జరిగింది. ప్రస్తుతం ఆటంకాలు తొలగిపోవడంతో రాజిపేట వద్ద సాధ్యమైనంత త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

### - రెండు ఎకరాల్లో ఐటిఐ

పరకాలలోని కొత్త మున్సిపల్ మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో గల ప్రభుత్వ భూమిలో సుమారు రెండు ఎకరాల్లో ప్రభుత్వ ఐటిఐ నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం జరిగినట్లు తెలిసింది. దీంతో ఇక్కడ ఐటీఐ నిర్మాణ పనులు చేపట్టేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం.




## తవ్వకాలు!

- శంకరాంపల్లిలో ఓ కాంట్రాక్టర్ దాష్టికం
- మండలంలో అభివృద్ధి మాటున యథేచ్ఛగా సాగుతున్న మట్టి దందా
- అండదండలున్నాయంటూ బుకాయింపు
- పర్మిషన్లు లేవంటున్న అధికారులు
- తవ్వకాలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో కొందరు బడా కాంట్రాక్టర్లు బరితెగిస్తున్నారు. అభివృద్ధి పనుల పేరుతో అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఏం చేసిన చెల్లుబాటు అవుతుందనే అహకారంతో విర్రవీగుతున్నారు. వెరసి ఎలాంటి అనుమతులు లేకుండా కాటారం మండలం లోని శంకరాంపల్లి గ్రామంతో పాటు కొన్ని గ్రామాల్లో యథేచ్ఛగా మట్టి దందా కొనసాగిస్తూ ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నారు. ఇదేంటని ప్రశ్నించే అధికారులు అడిగితే మాకు పైనుండీ అండదండలు ఉన్నాయని ఇదంతా మాకు మామూలే అని కాంట్రాక్టర్లు చెప్తుండడంతో సంబంధిత అధికారులు వెనకడుగు వేస్తున్నట్లుగా సమాచారం. దీంతో సదరు కాంట్రాక్టర్లు ప్రభుత్వ,అసైండ్, చెరువు శిఖం భూములనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఎవరికి వారు ఇష్టమొచ్చినట్లుగా తవ్వుతూ మట్టిని తోడుకెళ్లుతున్నారు. ఎవరైనా స్థానిక ప్రజానికం ప్రశ్నిస్తే మాకు అన్ని రకాల అనుమతులున్నాయంటూ వారినే బుకాయిస్తూ ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది.

### - ఓపెన్ కాస్ట్ తరహా తవ్వకాలు

కాటారం మండలంలోని శంకరాంపల్లి గ్రామ శివారులో సుమారు 20 ఎకరాల మేర అసైండ్ భూముల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఓ కాంట్రాక్టర్ పట్ట పగలే మట్టి తవ్వకాలకు పూనుకున్నాడు. అది ఎంతలా అంటే సింగరేణి ఓపన్ కాస్ట్ ని తలపించేలా ఆ తవ్వకాలు చేపట్టడం గమనార్హం.కాగా ఆ ప్రాంతం మధ్యలో కనీసం కరెంట్ పోలు ఉందని కూడా చూడకుండా ఆదమర్చి ఎవరితో ఏం కాదన్నట్లుగా ఆ పోలు చుట్టూ కొంత మట్టిని ఉంచి తవ్వాకాలు చేపట్టడం శోచనీయమనే చెప్పుకోవచ్చు.ఇలా ఆ ప్రాంతంలో సుమారు 40 ఫీట్ల పొడవునా ఓపెన కాస్ట్ తరహాలో మట్టి సామ్రాజ్యాన్ని సృష్టించుకోవడం ఆ కాంట్రాక్టర్ కే చెల్లిందనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు.అంతలా ఆ కాంట్రాక్టర్ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తుండగా ఐ డోంట్ కేర్ అంటూ రాజ్యమేలుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంత మేర లోతులో మట్టి తవ్వకాల వల్ల పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూమాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా రాబోయే వర్షాకాలం లో తవ్వకాలు చేపట్టిన గుంతల్లో నీరు చేరి మనుషులతో పాటు మూగజీవాలు సైతం మరణించే ప్రమాదం పొంచి ఉందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### - అభివృద్ధి మాటున అక్రమాలు

కాటారం మండలంలో అభివృద్ధి పనుల పేరుతో కొందరు కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ సంకల్పానికి తూట్లు పొడుస్తున్నట్లుగా వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఓ వైపు ప్రభుత్వ తరపు నుండీ మండలానికి అభివృద్ధి పనులు తీసుకొస్తున్న వాటి మాటున కాంట్రాక్టర్లు అవినీతికి తెరలేపుతున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే అభివృద్ధిపనులను దక్కించుకుంటున్న కాంట్రాక్టర్లు వాటి పనులకు వినియోగించే మట్టి కోసం పర్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సదరు కాంట్రాక్టర్లు పర్మిషన్లు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అంటూ వెళ్తే ఎక్కువ ఖర్చు అవుతుందని భావించి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలను చేపడుతున్నట్లుగా సమాచారం.కాగా కొందరు కాంట్రాక్టర్లు కొందరు అధికారులను మచ్చిక చేసుకుని వారిచే చెరువు శిఖం భూముల్లో ఓ చోట అనుమతులు తీసుకుని మరో చోట తవ్వుతూ తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా వినిపిస్తోంది.ఇంతలా కాంట్రాక్టర్లు బరితెగిస్తుండగా పట్టించుకోవాల్సిన సంబంధిత ఆయా మైనింగ్, రోడ్డు& భవనాలు, ఇరిగేషన్ శాఖల అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా మిన్నకుంటున్న తీరు విమర్శలకు తావిస్తోంది.

### - ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు

**నాగరాజు, తహసీల్దార్, కాటారం**

కాటారం మండలంలో మట్టి తవ్వకాలపై మా నుండీ ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధం గా మట్టి తవ్వకాలకు పాల్పడే ఎంతటి వ్యక్తులైనా సరే ఉపేక్షించబోం.ఈరోజు శంకరాంపల్లి గ్రామంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లుగా సమాచారం అందడంతో మా సిబ్బందిని పంపించి తవ్వకాలను నిలిపివేయించాం.

శుక్రవారం
21.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నరసింగరావు



అక్షర దర్బార్, దుగ్గొండి : నర్సంపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నరసింగరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ల కార్పొరేషన్ల ద్వారా రూ.6వేల కోట్లతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకురావడం హర్షనీయమన్నారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది అని, ఈ అవకాశాన్ని యువత వినియోగించుకొవాలని కోరారు.



పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఉన్న ఎస్సై పరమేష్

# ప్రశాంతంగా ఎస్సెస్సీ పరీక్షలు

అక్షర దర్బార్,శాయంపేట : పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఎంఈఓ బిక్షపతి తెలిపారు. 298 మంది విద్యార్థులకు 298 మంది హాజరైనారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ రమాదేవి, తహసిల్దార్ సత్యనారాయణ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సీఎస్ లు ఉన్నారు.




# తూకంలో తోడేళ్లు..

- వే బ్రిడ్జి కాంట తూకంలో తేడాలు
- నిలువునా దోచుకుంటున్న దళారులు
- కేసముద్రం మండల కేంద్రంలోని రెండు వేబ్రిడ్జిల్లో వేర్వేరు కొలతలు
- రైతన్నకు ఎదురైన చేదు అనుభవం
- వే బ్రిడ్జి నిర్వాహకుల నిర్వాకం చూసి ఖంగుతిన్న అన్నదాత
- వందలాది మంది పొట్టగొడుతున్న దళారులు
- మార్కెట్ లో సైతం తూకంలో మోసం
- హామాలీ భాగం అంటూ పంటను తీసుకుంటున్న వైనం
- అందరి చేతులు రైతుల పంటలపైనే
- అన్నదాతకేది న్యాయం?

అక్షర దర్బార్,కేసముద్రం : పండించిన పంటను విక్రయించేందుకు వ్యవసాయ మార్కెట్ కు వచ్చిన రైతులు వ్యాపారుల మాయాజాలంతో నిలువు దోపిడీకి గురవుతున్నాడు. ఆరుగాలం శ్రమించినా చివరకు గిట్టుబాటు ధర దక్కక నష్టాల పాలవుతున్నాడు. మార్కెట్లో చేతికొచ్చిన పంటను ఇద్దామంటే దళారుల దోపిడీకి గురవుతునే వున్నాడు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ మార్కెట్లో రైతులు దగా పడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రతిరోజు వేలాది క్వింటాళ్ల ధాన్యాన్ని తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. చేతికొచ్చిన పంటను మార్కెట్లో అమ్మి.. వచ్చిన నగదును తెచ్చిన అప్పులకు కొంత,కూలీల ఖర్చులకు కొంత, ఇంటి ఖర్చులకు కొంత అన్నట్టుగా రైతు డబ్బు మాయం అవుతోంది. అంతాపోను మిగిలిన సొమ్ము బ్యాంకులో వేద్దాం అనుకుంటే దళారుల డబ్బు ఆశతో రైతన్నకు కొర్రీలు పెడుతున్నారు.


కేసముద్రం మండలంలో సుమారు ఏడు వేబ్రిడ్జిలు ఉన్నాయి. రైతుల ధాన్యం వాహనంపై ఉండగానే.. వేబ్రిడ్రిపై తూకం వేసుకొని మార్కెట్‌కి చేరుకుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. అసలు కథ ఇక్కడే ఉంది. తూకంలోనే అసలు మర్మం ఇమిడి ఉంది. ఉన్నటువంటి రెండు వేబ్రిడ్జిలల్లో.. వేర్వేరు తూకాలు వస్తే.. రైతు దేన్ని నమ్మాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 20న ఓ రైతు విజయలక్ష్మి వేబ్రిడ్జికి తన మొక్కజొన్నల పంటను తీసుకొని సాయంత్రం 6గంటల సమయంలో వెళ్లారు. తూకం వేయగా.. 7వేల 150 కేజీలు వచ్చింది. అదే సమయంలో రైతుకు అనుమానం వచ్చి.. సమీపంలోని పద్మావతి వేబ్రిడ్జికి వెళ్లి.. తూకం వేయగా.. 7వేల 190 కేజీలు వచ్చింది. సుమారు 40 కేజీల డిఫరెన్స్ రెండు వేబ్రిడ్జిల మధ్య ఉంది. దీంతో రైతు ఇప్పుడు ఏ వేబ్రిడ్జి లెక్కను విశ్వసించాలనేది ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాదు.. ఇక్కడ వేబ్రిడ్జి నిర్వహకులు తూకం పేరుతో మోసం చేస్తున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. రోజుకు మార్కెట్ కోసం వచ్చే వందలాది మంది రైతులను తూకం పేరుతో మోసం చేస్తున్నారు. ఇక్కడ వేబ్రిడ్జి నిర్వహకులు మొదలు.. మార్కెట్‌కి వెళ్లాక.. అక్కడ హామాలీ కూలీలని ధాన్యం తీసుకోవడం వరకు అంతా రైతులను సర్వం దోచేవారే మోపయ్యారు.

### కొరవడిన అధికారుల పర్యవేక్షణ

మార్కెట్ యార్డులో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నామమాత్రంగా తూనికలు - కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. మరో వైపు మార్కెటింగ్ శాఖ అధికారులు ఈ వైపు కన్నెత్తి చూడ డం లేదు. మార్కెట్ కు నిత్యం వేలాది క్వింటాళ్లు ధాన్యం వస్తున్నాయి.మార్కెట్ యార్డులో వ్యాపారుల మాయాజాలాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అందుకుగాను నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రోజుకు లక్షల్లో దోపిడీ..

వేబ్రిడ్జిల తతంగం యధేచ్ఛగా కొనసాగుతున్న.. తూనికల కొలతల అధికారులు పట్టీపట్టనట్టుగా వ్యవహారిస్తుండటంతో.. అనేక అనుమానాలకు దారి తీస్తోంది. వ్యవసాయ మార్కెట్లో వ్యాపారస్తులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రోజుకు వందల మంది రైతుల నుండి లక్షల రూపాయలు వ్యాపారులు దోచుకుంటున్నారని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నోటికొచ్చింది రేటు అనే విధంగా.. ఎలాంటి గ్రేడింగులు నిర్వహించకుండా ఇష్టానుసారంగా ధర నిర్ణయిస్తున్నారని రైతన్నలు మండిపడుతున్నారు. ప్రైవేటు వ్యాపారుల వేబ్రీడ్జిలోని తూకం 40 కిలోల తేడాలు ఉంటున్నాయి. దీనిపై తూనికల కొలతల శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆకస్మిక తనిఖీలు చేయాలని రైతులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్,మంత్రులు స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఈ తూకాల అవకతవకలపై ఉన్నతాధికారులు ఏవిధమైన చర్యల తీసుకుంటారనేది వేచి చూడాలి.


VIJAYALAXMI WEIGH BRIDGE
Kesamudram(V),Kesamuram(Station)(M),Mahabubabad(D),TS
20-03-25 18:31:49 WEIGHMENT SLIP
Serial No: 19428 Vehicle No: TR
Customer: G RAVI Material: -
Remarks: DUE Charges: 100

| | Weight (In KGS) | DATE | TIME |
|---|---|---|---|
| GROSS | 7150 | 20-03-25 | 6:31:46 PM |
| TARE | | | |
| NET | | | |

Operator Signature
weigh bridge
1st Weighment Snapshots

PADMAVATHI WEIGH BRIDGE
Near Hari Hara Garden, KESAMUDRAM (V&E) - 506112.
Dist. MAHABUBAD
FULLY COMPUTERISED 60 TONNES CAPACITY
SERIAL No. : 1881 VEHICLE No. : TR
CHARGES : COPY No. :
GROSS : 7190 Kgs. DATE : 20/03/2025 TIME : 19:01
TARE : Kgs. DATE : TIME :
NETT : Kgs. DATE : TIME :
Operator's Sig
పద్మావతి వేబ్రిడ్జ్ కేసముద్రం
Any Complaints or Suggestions contact 9966
Note : Our responsibility ceases once Vehicle Leave

ఒకే సరుకుకు రెండు వేబ్రిడ్జిల వద్ద వేర్వేరుగా వచ్చిన తూకం బిల్లులు



# యాదాద్రిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు

అక్షర దర్బార్, నర్సంపేట : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని న ర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# భక్తుల ఇంటికే భద్రాచలం తలంబ్రాలు



అక్షర దర్బార్,ఆత్మకూరు: భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి వెళ్లలేని భక్తులకు తలంబ్రాలను బుక్ చేసుకునే అవకాశం ఆర్టీసీ కల్పించినట్లు డిపో మేనేజర్ వి.జ్యోత్స్న, ఏ.ఎం.టీ ఎన్.జ్యోత్స్న, ఆర్టీసీ ఆత్మకూరు ప్రతినిధి కేడల వేణు శుక్రవారం తెలిపారు. స్వామి వారి తలంబ్రాలు కావాలనుకునే భక్తులు 9866254690 నెంబర్ లో సంప్రదించి 151రూపాయలు చెల్లించి రసీదు పొందాలని కోరారు. కళ్యాణ మహోత్సవానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.